# శ్రవణలోపం

## (చెవిటితనము)

మాట్లాడటమునకు మూలం వినడం

ఆ వినికిడి లోపాన్ని అతి చిన్న వయస్సులో గుర్తించడం ఈ విధంగా

Sravan Project

*We all can hear ...*


GLOW

గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ (గ్లో)

**శ్రవణ్ ప్రాజెక్ట్**

అందరం వినగలము ...

## మీ అబ్బాయి / అమ్మాయికి గల వినికిడిలోపాన్ని ముందుగానే అతి చిన్న వయసులోనే గ్రహించడం ఎలా?

ఈ క్రింది విధంగా మీ అబ్బాయి / అమ్మాయి ఆ వయసుకు తగినట్లుగా చేయనిచో శ్రవణలోపం కలదేమోనని మీ డాక్టరును సంప్రదించండి.

| వయసు | ఎలా గ్రహించవచ్చు | భాషాభివృద్ధి |
|---|---|---|
| పుట్టినప్పటి నుండి 3 మాసాల వరకు | పెద్ద శబ్దాలు వినిపించినప్పుడు నిద్రలో ఉలిక్కి పడడం లేక ఏడవడం. | శిశువు కేకలు వేయును, కేరింతలు కొట్టును. |
| 3 నుండి 6 మాసాల వరకు | తల్లి మాటలను వినడం, మాటలాడునపుడు గుర్తించడం,నవ్వడం మొదలగునవి చేయడం. | వచ్చీరాని శబ్దాలను మాటిమాటికి చేయును. తల్లి శబ్దానికి బదులు పల్కును. |
| 6 నుండి 9 మాసాల వరకు | శబ్దం వచ్చిన దిక్కునకు తల తిప్పడం, తను కూడా వింత శబ్దాలు చేయడం, తల్లిని అనుకరించడానికి ప్రయత్నించడం. | వివిధ్న శబ్దాలు చేయుటకు శిశువు వెదకడం కనబరుచును. శబ్దాలను అనుకరించును సంతోషాన్ని, కోపాన్ని శబ్దాలలో ప్రకటించును. |
| 9 నుండి 18 మాసాల వరకు | పేరు పెట్టి పిలిచినపుడు తల ఎత్తి చూడడం, ఇతరులను అనుకరించడం మాట్లాడడానికి ఉత్సుకత చూపించడం | వివిధ్న శబ్దాలు చేయుటకు శిశువు వెదకడం కనబరుచును. శబ్దాలను అనుకరించును సంతోషాన్ని, కోపాన్ని శబ్దాలలో ప్రకటించును. |
| 18 నుండి 24 మాసాల వరకు | పేరు చెప్పిన ఆ వస్తువును చూపించడం, ఇతరుల భాషను అనుకరించడం, వస్తువుల, జంతువుల పేర్లను మనము చెప్పిన, తను పలకడం. | పదాలతో వాక్యాలు పలుకును జంతువుల, ఫలాల పేర్లు చెప్పును వస్తువుల పేర్లు చెప్పును. |

పై విధంగా శిశువు ప్రతిస్పందించి శబ్దాలను ఉచ్చరించనిచో శ్రవణానికి సంబంధించిన సమస్య ఉన్నట్లుగా గ్రహించాలి.

**గమనిక :** శిశువు శబ్దాన్ని విని చూడడం, నవ్వడం, ఏడవడం ఏది ఒక ప్రతిస్పందన చేయాలిగాని కళ్ళతో చూసికాదు. అందువల్ల శబ్దం చేయడం కనిపించరాదు.

# వినికిడిలోపం శిశువుకు ఉన్నదా లేదా అని తెలుసుకొనుటకు కొన్ని ప్రశ్నలు

1. నిద్రలో ఉన్న (3 నుండి 6 నెలల) శిశువు పెద్ద శబ్దం చేసినపుడు ఉలిక్కి పడడం లేదా ఏడవడం చేస్తున్నదా! — అవును / లేదు
2. సామాన్య శబ్దాలకు మీ శిశువు ప్రతిస్పందిస్తున్నదా! — అవును / లేదు
3. శిశువు శబ్దం చేసిన దిక్కునకు తల తిప్పి చూడడం లాంటివి చేస్తున్నదా! — అవును / లేదు
4. ఏదైనా ఒక చెవి దగ్గర శబ్దం చేసినప్పుడు మాత్రమే తల తిప్పి చూడడం చేస్తున్నదా! — అవును / లేదు
5. మీ మాటలకు ప్రతిస్పందించి తను కూడా మాటలాడదానికి ఉత్సుకత చూపిస్తోందా! — అవును / లేదు
6. శిశువు శబ్దం చేసే బొమ్మలతో ఆడుకోవడానికి ఉత్సాహం చూపిస్తోందా! — అవును / లేదు
7. 6 నుండి 12 మాసాల మధ్య మీ శిశువు శబ్దాలు చేయడం, మిమ్మల్ని అనుకరించడం లాంటివి చేస్తున్నదా! — అవును / లేదు
8. 12 నుండి 18 మాసాల మధ్య మీ శిశువు చిన్న చిన్న మాటలు అమ్మ, తాత లాంటి పదాలు పలుకుతున్నదా! — అవును / లేదు
9. 10 అడుగుల దూరం నుంచి పిలిచినపుడు మీ శిశువు తల తిప్పి మీవైపు చూడడం జరుగుతున్నదా! — అవును / లేదు
10. నోటితో బొమ్మల పేర్లు, వస్తువుల పేర్లు చెప్పి చూపించమంటే వాటిని చూపించడం జరుగుతుందా! — అవును / లేదు

పై ప్రశ్నలలో దేనికయినా 'లేదు' అనే సమాధానం వచ్చినచో మీ బాబు / పాపకు శ్రవణలోపమున్నదని గ్రహించాలి. వెంటనే చెవి డాక్టరును గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించండి.

శ్రవణలోపం వ్యాధి కాదు. చిన్నప్పుడే గుర్తించి తగిన చికిత్స చేయించినచో బాగుపడే అవకాశాలు చాలా ఉన్నాయి. వయసు ఎక్కువయిన తరువాత చికిత్స అంత సులభమయినదికాదు. తొందరగా గుర్తించి, చెవి లోపాన్ని సవరించుకొని అందరిలా వినండి, ఆనందించండి. చిన్న వయసులోనే శబ్దం గురించి, మాటల గురించి శిశువుకు అవగాహన ఎక్కువగా ఉంటుంది. క్రమేపి పెద్ద వారయే కొలది ఈ శ్రవణశక్తి తగ్గిపోయి, చెవిటి వారుగా ఉండిపోతారు. ఇటువంటి లక్షణాలు మీ ఇంట్లోగాని, మీకు తెలిసిన వారిలో గాని గమనించిన వెంటనే వారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురండి. లేదా మమ్మల్ని సంప్రదించండి.

వినగల శిశువే – మాట్లాడగలడు
శ్రవణ లోపం – సంభాషణపై మరియు
భాషాభ్యాసనంపై దుష్ప ప్రభావాన్ని కల్గిస్తుంది.

## ఇది మీకు తెలుసా?

- శిశువు గర్భంలో ఉన్నప్పుడే శబ్దాలను వినగల్గును.
- జన్మించిన మరుక్షణం నుండే పరిసరాల్లోని వివిధ శబ్దాలను వినుచుండును.
- ఈ శబ్దాలకు శిశువు వివిధ రకాలుగా ప్రతిస్పందించును (ఏడ్చుట, భయపడుట, సంతోషంగా ఉండుట, నవ్వుట)

చెవిటితనం రావడానికి ఇంకా ఎన్నో కారణాలు ఉన్నాయి. చెవిటితనానికి గురికాకుండా ఉండాలంటే మీకు దగ్గర్లో ఉన్న ఇ.ఎన్.టి. స్పెషలిస్టుని గాని లేక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గాని సంప్రదించండి. మీకు ఇంకా వివరాలు కావలెననిన మా చిరునామాకు వ్రాయగలరు.

'గ్లో' అనే స్వచ్ఛంద సంస్థ కేవలం ప్రజలలో అవగాహన తేవడంతోనే పరిమితము కాకుండా ఉచితంగా శ్రవణయంత్రాలు ఇవ్వడం, ఆపరేషన్లను తగినంతగా సహాయం చేయడం లాంటి సేవలు నిస్వార్థంగా సంఘపరంగా చేస్తోంది. ఈ సంస్థకు సహాయం చేయదలచిన వారు కూడా మా చిరునామాకు సంప్రదించగలరు.

G L O W

గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ (గ్లో)
డోర్ నెం. 7-5-64, ప్లాట్ నెం. 48,
పాండురంగపురం, మెయిన్ రోడ్
విశాఖపట్నం - 530 003, ఆంధ్రప్రదేశ్.

**Gouthu Latchanna Organisation for Weaker Sections**
Door No. 7-5-64, Plot No. 48,
Pandurangapuram,
Visakhapatnam – 530 003, A.P.

Web : www.glowfoundations.com
E-mail : contact@glowfoundations.com
Cell : 9490690483